| | | | | | |
|---|---|---|---|---|---|
| రాగం | : | తాళం | : | గానం | : |
| రచన | : ద్విభాష్యం శ్రీలక్ష్మీవందనం | | | సంగీతం | : కె. రామాచారి |

# 104. నీ ఆరాధనై

ప ॥ నీ ఆరాధనై... నేనే రాధనై

ఉంటాను ప్రాణమై... ప్రణవ నాదమై

ఓ మధుర భావమై.. నీ వేణుగానమై ॥ నీ ఆరాధనై ॥

చ ॥1 ఆశై, నీ శ్వాసై నీ మోవిపై విరిసే దరహాసమై

కరగని నీ కలనై, విరిసే వెన్నెలనై నీలోన నేనుండనా

నిన్ను పిలువనా, నీ మదిని నిలుపనా

నే యమునగ మారి నీకై వేచేనా, ప్రాణ సఖిగ నిలిచేనా ॥ నీ ఆరాధనై ॥

చ ॥2 వనినై, ఆమనినై నీ పదముల విరబూసిన సుమమే నేనై

నీ సుస్వర ఝురినై, నీ గళమధురిమనై నిలువెల్ల పులకించనా

నిన్ను కొలువనా, పొగడ పూలనవ్వనా

నీకై తపియించి నిన్నే చేరేనా, నీ మురళిగ మారేనా ॥ నీ ఆరాధనై ॥